క్లుప్తంగా

ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభం



వీర్నపల్లి: మండలకేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా శనివారం ప్రారంభించారు. మండలకేంద్రంలో చేపడుతున్న రోడ్డు పనులు పరిశీలించారు. అనంతరం రంగంపేట శివారులోని జంపన్న వాగును సందర్శించి, పూడికతీసి, నీరు నిలువుండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కేకే మహేందర్ రెడ్డి, ఎస్పీ మహేశ్ బి గితే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, తహశీల్దార్ ముక్తార్ పాషా, మండల ప్రత్యేక అధికారి జిల్లా యువజన క్రీడల అధికారి రాందాస్, ఎంపీడీవో వాజిద్, ఆర్ఐ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ ఆడుతున్న పోలీసులు, పాత్రికేయులు

సిరిసిల్లటౌన్: నిత్యం ప్రజాసేవలో విధులు నిర్వర్తించే పాత్రికేయులు, పోలీసులు శనివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలీస్ శాఖ నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లను ఎస్పీ మహేష్ బీ గీతే ప్రారంభించారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్, డివిజనల్ పోలీస్, వేములవాడ ప్రెస్‌క్లబ్, వేములవాడ డివిజనల్ పోలీసు నాలుగు జట్లు పాల్గొన్నాయి. విన్నర్‌గా వేములవాడ పోలీస్ జట్టు నిలువగా..రన్నర్‌గా వేములవాడ ప్రెస్‌క్లబ్ బహుమతి సాధించింది. మూడో బహుమతి సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ కైవసం చేసుకుంది. ఎస్పీ మహేష్ బీగీతే మాట్లాడుతూ...క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు.

నివాళి

జర్నలిస్ట్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌కుమార్, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్, పోలీస్ అధికారులు, పాత్రికేయులు, పాల్గొన్నారు.

అవార్డులు ప్రదానం



గంభీరావుపేట: మండలకేంద్రానికి చెందిన చేపూరి సంతోష్‌చారి, నర్మాలకు చెందిన బొంగు మల్లేశం యాదవ్ జాతీయ సాహితీ వేదిక ఆ ధ్వర్యంలో తెలుగు వెలుగు మహానంది పురస్కారాలు అందుకున్నారు. మల్లేశం యాదవ్ కొంతకాలంగా సేంద్రియ, ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగుచేస్తున్నాడు. సంతోష్‌చారి వ డ్రంగి కళా నైపుణ్యాలతో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో పురస్కారాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో జరిగి న కార్యక్రమంలో పురస్కారాలను సంస్థ చై ర్మ న్ పాలోజు రాజ్ కుమార్‌తో పాటు విశిష్ట వ్య క్తుల చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డులందుకున్న వీరిని గ్రామస్తులు అభినందించారు.

బాడీ ఫ్రీజర్ అందజేత



కోనరావుపేట: నాగారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చెన్నమనేని శ్రీకుమార్ రూ.లక్ష విలువైన బాడీ ఫ్రీజర్ (రిఫ్రిజిరేటర్)ను అందజేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో అన్ని కుల సంఘాలు గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ పెద్దలకు అందించారు. శ్రీకుమార్ మాట్లాడుతూ తన చెన్నమనేని తల్లి పద్మావతి వదిన రమాదేవి జ్ఞాపకార్థం అందదించినట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శి, అన్ని కులసంఘాల పెద్ద మనుషులు, నాయకులు పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసీబీ సీజ్

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపల్లి వరద కాల్వ పక్కన ఉన్న మట్టిని అక్రమంగా నాలుగు ట్రాక్టర్లలో జేసీబీతో తరలిస్తున్న వాటిని శనివారం పోలీసులు పట్టుకున్నారు. పోలీస్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి జేసీబీ, ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

అదుపుతప్పి కారు బోల్తా

చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో చందుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి కారు అదుపుతప్పి శనివారం రాత్రి బోల్తాపడింది. స్థానికుల కథనం ప్రకారం.. వేములవాడకు వెళ్తుండగా నర్సింగాపూర్ శివారులో కారు రోడ్డు దిగడంతో రెండుపల్టీలు కొట్టింది. కారులో రామస్వామితో పాటు మరో ఇద్దరు ఉన్నట్లు తెలిపారు. కారులో ఉన్నవారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పలుగ్రామాల పార్టీ శ్రేణులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పార్టీ అధ్యక్షుడు రామస్వామి యోగక్షేమాలను ఫోన్‌లో అతని మిత్రులనడిగి తెలుసుకుంటున్నారు.

గరంగరం.. కరకర

సిరిసిల్లటౌన్: వర్షాకాలం చిరుతిళ్ల వ్యాపారం జోరందుకుంది. చల్లని వాతావరణంలో హాట్‌హాట్‌గా స్నాక్స్‌ను ప్రతిరోజు ఆస్వాదిసున్నారు. కొందరు..నోటికి రుచిగా ఉండే కరకరలాడే పిండి పదార్థాలను మరి కొందరు ప్రతిరోజు హాట్ హాట్..క్రిస్పీ క్రిస్పీగా టిఫిన్స్‌ను లాగిస్తున్నారు. పట్టణంలోని అన్ని స్నాక్స్ సెంటర్లకు గిరాకీ పెరిగింది. వర్షాకాలంలో చిరు వ్యాపారుల ఉపాధిపై సండే స్పెషల్ కథనం...

సండే స్పెషల్

- వర్షాకాలం.. హాట్ వ్యాపారం..
- కట్ మిర్చి.. సగ్గు బియ్యం వడ
- చిరువ్యాపారులకు ఉపాధి





స్పెషల్..కట్‌మిర్చి.. సగ్గు వడలు

సాయంత్రం పట్టణ ప్రజలు ఎక్కువగా కట్‌మిర్చి, సగ్గుబియ్యం వడలను అమితంగా ఇష్టపడుతున్నారు. వేడిగా కట్‌మిర్చి, మిరపకాయ బజ్జీలను జనాలు ప్రత్యేకంగా కోరుకుంటున్నారు. పట్టణంలో గాంధీచౌక్, కలెక్టర్ ఆఫీస్‌రోడ్, మున్సిపల్ రోడ్డు, అంబేద్కర్‌చౌరస్తా, పాతబస్టాండ్, గోపాల్‌నగర్, సుభాష్‌నగర్, కొత్తబస్టాండ్, బీవైనగర్ తదితర ప్రాంతాల్లోని హోటళ్లు, సాయంత్రం వేళల్లో జరిగే మొబైల్ వ్యాపార బండ్లకు గిరాకీ పెరిగింది. అప్పుడే కడాయిలోంచి తీసిన కట్ మిర్చి, సగ్గుబియ్యం వడలో నిమ్మకాయ పిండి, ఉల్లిపాయలు, కోతిమీర వంటి మసాలాలు కలుపుకుని తింటున్నారు. టిఫిన్ సెంటర్స్ వరకు వెళ్లలేని వారు ఆర్డర్‌పై తెప్పించుకుంటున్నారు.

ఈవినింగ్ స్నాక్స్..

చిరు వ్యాపారులు, మిర్చీలు, పకోడీలు, మూంగ్ పకోడి, వెజ్ మంచూరియా, ఆలుబజ్జీ, ఎగ్‌బజ్జీ, పునుగులు, తదితరాలను వేడివేడిగా అందిస్తున్నారు. పట్టణంలో సాయంత్రం వేళలో నడిచే చిరు తినుబండారాల స్టాళ్లు, పొద్దస్తమానం నిర్వహించే హోటళ్లు వందలాది సంఖ్యలో ఉండగా..రెడీమేడ్ స్నాక్స్ అమ్ముతున్నారు. వర్షాకాలం కావడంతో సాయంత్రం 5 దాటితే చాలు ఆయా స్టాళ్లు కిక్కిరిసిపోతున్నాయి. వేడివేడిగా నోటిలో వేసుకోగానే ఉప్పుకారం, మసాలా రుచులు నాలుకకు తగిలి స్నాక్స్ ఫేవరేట్స్ ఫిదా అవుతున్నారు.

రాత్రి వరకు అమ్మకాలు

చిరుతిళ్ల వ్యాపారాలు జోరందుకోవడంతో చిరు వ్యాపారులకు ఉపాధి కలిసొస్తుంది. హాట్..హాట్..క్రిస్పీ..క్రిస్పీ కట్‌మిర్చి, సగ్గుబియ్యం వడలు, బజ్జీలు, మిరపకాయ బజ్జీలు, మూంగ్ పకోడి వగైరా చిరు తిళ్లతో ఉపాధి పొందుతున్నారు. సాయంత్రం నుంచి రాత్రి 9గంటల వరకు అమ్మకాలు సాగిస్తూ..పార్ట్ టైంగా నిత్యం ఉపాధి పొందుతున్నారు. సిరిసిల్ల మొత్తంలో వందలాది సంఖ్యలో చిరుతిళ్ల హోటళ్లు, బజ్జీల బండ్లు, రోడ్డు పక్కన దుకాణాలు వెలిశాయి. చిరుతిళ్ల వ్యాపారంపై ఆధారపడి సుమారు ఐదువందల మందికి ఉపాధి లభిస్తుంది. కస్టమర్స్ ఆస్వాదించే రుచులకు తగ్గట్టుగా చిరు వ్యాపారులు తమ స్టాల్స్‌లో రెడీమేడ్ స్నాక్స్‌ను అందిస్తున్నారు.

స్పెషల్ స్నాక్స్



రుచికరమైన స్పెషల్ స్నాక్స్ పట్టణంలో దొరుకుతాయి. ఇతర పట్టణాల కంటే మంచి రుచులతో ఫుడ్ స్టాల్ నిర్వాహకులు అందిస్తున్నారు. పావ్‌బాజీ, వడాపావ్, కట్ మిర్చి, సగ్గువడలు ఇక్కడి ప్రత్యేకత. సాయంత్రం చాలామంది కరకర స్నాక్స్‌ను ఆస్వాదిస్తున్నారు. హోటల్స్ నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలి. – గాజుల శ్రీనివాస్, సిరిసిల్ల

ఒక్కో స్టాల్‌లో ఒక్కో స్నాక్స్



సాయంత్రం తీసుకునే స్నాక్స్ వేడిగా..క్రిస్పీగా ఉండాలని కోరుతాం. ఫ్రెండ్స్‌తో సాయంత్రం కట్‌మిర్చి, మిర్చితో పాటుగా నోట్లో వేసుకోగానే కరిగిపోయే ఇతర స్నాక్స్‌ను ఇష్టపడుతాం. పట్టణంలో ఒక్కో స్టాల్‌లో ఒక్కో స్నాక్స్ స్పెషల్‌గా చేస్తున్నారు. ఇక్కడి మూంగ్ పకోడి అంటే చాలా ఇష్టం. – కోడం దూస రంజిత్

ఐకేపీ కేంద్రానికి స్థలం కేటాయించాలి



బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ముస్తాబాద్: ఐకేపీ కేంద్రానికి స్థలం కేటాయించాలని కోరుతూ బీజేపీ నాయకులు చేపట్టిన చలో వెంకట్రావుపల్లెను పోలీసులు శనివారం అడ్డుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్, బీజేపీ నాయకులను ఏఎస్సై అశోక్‌కుమార్ అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు క్రాంతికుమార్ మాట్లాడుతూ వెంకట్రావుపల్లెలోని సర్వే నెంబర్ 778లో అసైన్డ్ భూమి 83 ఎకరాలు ఉందన్నారు. రహదారిని ఆనుకొని ఉన్న స్థలంలో గత పదేళ్లకు పైగా రైతులు ఐకేపీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు.ఈ స్థలాన్ని ఐకేపీ కేంద్రానికి అప్పగించాలని అధికారులను కోరామన్నారు. కలెక్టర్ ఈ విషయంలో విచారణ చేసి, ఐకేపీకి స్థలాన్ని కేటాయించి రైతులకు న్యాయం చేయాలన్నాకరు. ఎస్సై గణేశ్ మాట్లాడుతూ వెంకట్రావుపల్లెలో అసైన్డ్ భూమిని ప్రభుత్వం ఏళ్ల క్రితం పలువురికి పట్టాలిచ్చారని, బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకొని అక్కడ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఎదునూరి గోపి, మెరుగు అంజాగౌడ్, కార్తీక్‌రెడ్డి, కృష్ణ, మహేశ్, వరి వెంకటేశ్, శ్రీనివాస్‌రావు, నరేశ్, రమేశ్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

గంభీరావుపేట: మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని సిరిసిల్ల సెస్ మండల డైరెక్టర్ గొరినేని నారాయణరావు అన్నారు. మండలంలోని శ్రీగాధలో రూ. 5లక్షల20వేలతో ఏర్పాటు చేసిన ఇంప్రూవ్‌మెంట్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం ప్రారంభించారు. వ్యవసాయానికి, గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యలు రాకుండా చూస్తున్నామన్నారు. లూజ్‌గా ఉన్న విద్యుత్ తీగలు సరిచేసేందుకు స్తంభాలు ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయన్నారు. అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ అనంద్‌కుమార్, నాయకులు మహేందర్‌గౌడ్, మాణిక్యరావు, రమేష్, సెస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు



గంభీరావుపేట: గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు



సిరిసిల్ల టౌన్ : పోతరాజులు, పులి వేషధారణలో విద్యార్థులు

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో చిన్నారులు బోనాల జాతర జరిగింది. అశోక్‌నగర్‌లో వివేకానంద విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో పోచమ్మతల్లి బోనాల మహోత్సవాన్ని నిర్వహించారు. చిన్నారులు బోనాలు ఎత్తుకుని, పోతరాజు, పులి వేషాలతో అలరించారు. బోనాలతో పట్టణంలో ప్రదర్శనగా వెళ్లి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్, సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ఆషాడ మాసం సందర్భంగా మండలకేంద్రంలో మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు. గౌడ సంఘం, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో డప్పు చ ప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. రాజుపేటలో పోచమ్మ బోనాలు నిర్వహించారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ గడువు పెంపు

ఎల్లారెడ్డిపేట: తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదోతరగతి, ఇంటర్‌లో దూరప్రవేశాల గడువు పొడిగించినట్లు కో ఆర్డినేటర్ రాజు తెలిపారు. ఆగస్టు 12 వరకు పొడగించినట్లు పేర్కొన్నారు. పదోతరగతి చదవని వారు, చదివి ఫెయిల్ అయిన వారు పదో తరగతిలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు. పదో తరగతిలో ప్రవేశాలకు టీసీ లేదా తహసీల్దార్ జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు, ఇంటర్‌లో ప్రవేశాలకు టెన్త్ క్లాస్ మెమో, టీసీ, కుల ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలతో సంప్రదించాలని కోరారు. వివరాలకు 94418 61311, 99129 53149 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రాజన్న ఆలయంలో పాము



వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ దక్షిణ ద్వారం, పాత ఆంధ్ర బ్యాంక్ వైపు ఒక్కసారిగా సు మారు 7 అడుగుల పాము శనివారం ప్రత్యక్షమైంది. దీంతో రోడ్డుపై వ్యాపారులు, ప్రజలు బెంబేలెత్తిపోయారు. వెంటనే పాములు పట్టే వ్యక్తి రప్పించడంతో దాన్ని జెర్రిపోతుగా గుర్తించి గుడి చెరువు శివారు ప్రాంతంలో వదిలిపెట్టడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరినవారితో విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: మండలంలోని కొండాపూర్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. గ్రామానికి చెందిన నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి పలువురు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు రాజిరెడ్డితో పాటు వంకాయల ప్రశాంత్, నేవూరి నరేశ్, బండారి భిక్షపతి, నేవూరి శేఖర్, మర్రికింద కొమురయ్య, గంట ఎల్లయ్య, తుమ్మల రమేశ్, పెద్దపెల్లి భీమరాజు, తౌట రాములు, మల్యాల లింగం, వంకాయల శేఖర్, తదితరులు పార్టీలో చేరారు.

నాబార్డ్ ఆవిర్భావ వేడుకలు

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నాబార్డ్ ఏజీఎం జయప్రకాశ్, డీడీఎం దిలీప్ చంద్ర, కరీంనగర్ క్లస్టర్ నుంచి హాజరయ్యారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాబార్డ్ చిన్న, సన్నకారు రైతులకు, మహిళలకు, చిన్న స్థాయి పరిశ్రమలు, గ్రామీణ ఆధార సదుపాయాల ప్రాజెక్టుల కోసం ఆర్థిక సేవలు అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. వాటర్ షెడ్ కార్యక్రమాలు, వాతావరణ నిర్ధారిత ప్రాజెక్టులు, గ్రామీణ సంతల నిర్మాణం, ఏపీవో ల ఏర్పాటు, స్వశక్తి మహిళలకు జీవనోపాధి అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలు వంటివి చేపడుతున్నట్లు తెలిపారు. మామిడిపల్లిలో మొక్కలు నాటారు. ఎఫ్‌పీవో నోడల్ ఆఫీసర్ కృష్ణ, ప్రాజెక్ట్ మేనేజర్ సలావుద్దీన్, చైర్మన్ దేవరావు, సొసైటీ అధ్యక్షుడు రామ్ ప్రసాద్, బోర్డు డైరెక్టర్లు శ్రీనివాస్, రాజారాం, రాకేష్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలి



ఎస్సై రాహుల్‌రెడ్డిని సన్మానిస్తున్న రేపా ప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట: నేరాల నియంత్రణకు రెడ్డి మిత్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ (రేపా)ప్రతినిధులు సహకరించాలని ఎస్సై రాహుల్‌రెడ్డి కోరారు. ఎల్లారెడ్డిపేట ఎస్సైగా రాహుల్‌రెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టగా, శనివారం రేపా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. రేపా ప్రతినిధులు మోతే దేవిరెడ్డి, ముత్యాల శ్రీనివా స్‌రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, రాగుల ఎల్లారెడ్డి, బాల్‌రెడ్డి, రాగుల మల్లారెడ్డి, పారిపల్లి సంజీవరెడ్డి, సాధు మహేందర్ రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, యమగొండ కిష్టారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనాలు నడపొద్దు

వాహనదారులు మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకెళ్లడం ఖాయమని ఎస్సై రాహుల్‌రెడ్డి అన్నారు. రాచర్లగొల్లపల్లి, రాగట్లపల్లి వద్ద శనివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 10 వాహనాలకు జరిమానాలు విధించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

కోనరావుపేట: కనగర్తిలో సెస్ అధికారుల నిర్లక్ష్యంతో 24 మంది వ్యవసాయ కూలీలకు త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. కోనరావుపేట మండలం కనగర్తిలో 24 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో ఇంటికి వెళ్తున్నారు.ఆటోకు ఉన్న పైపు కిందరకు ఉన్న విద్యుత్ మెయిన్‌లైన్లు తగలడంతో 24 మందికి విద్యుత్ షాక్ తగిలింది. ఆటో డ్రైవర్ ఆటోను వేగంగా ముందుకు తీసుకెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. కనగర్తి, మల్కపేట రోడ్డులో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని రెండేళ్లుగా అధికారులకు చెబుతున్నా సరిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి విద్యుత్ తీగలు సరిచేయాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా మూలమలుపు



వట్టెంల వద్ద ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు

వేములవాడరూరల్: వట్టెంల బస్టాండ్ వద్ద మూలమలుపు ప్రమాదకరంగా మారింది. రోజు ఈరోడ్డు వెంట వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఈ ప్రాంతంలో జంక్షన్ ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చేస్తామని అధికారులు అంచనాలు వేశారు. కానీ ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. వెంటనే ప్రమాదాలు జరగకుండా జంక్షన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే రోడ్డులో బోయినపల్లి కల్వర్టు మూలవద్ద రోడ్డు కోతకు గురైంది. ఎదురుగా వాహనం వచ్చినపుడు రోడ్డు దిగితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వాహనదారులు ప్రమాదాలబారిన పడకముందే రోడ్డుపై కయ్యను పూడ్చి మరమ్మతులు చేపట్టాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సాయితేజ, పీఆర్, ఏఈ, బోయినపల్లి, సెల్ నెంబర్: 9849781096

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యం

- సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: బీసీలకు సామాజిక న్యాయంపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కే.కే.మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీసీల రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదానికి సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్‌కు అసెంబ్లీ తీర్మానాన్ని పంపిస్తే..దానిని కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్టించుకోలేదన్నారు. బీసీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదంటున్న ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. బీసీల సంక్షేమానికి, రిజర్వేషన్లలో పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం దేశానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. బీసీల ఉద్యమానికి కాంగ్రెస్ మద్దతుగా నిలబడటమే కాకుండా రాష్ట్రంలో 42శాతం రిజర్వేషన్లు ఇస్తుందన్నారు. ఇది చూసి ఓర్వలేని బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలు కల్లబొల్లి మాటలు, మొసలి కన్నీరు కారుస్తూ..వారి ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు సూర దేవరాజు, యెల్లె లక్ష్మీనారాయణ, కోడం అమర్, దుబాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములాడ అర్బన్ : సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ నందికమాన్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే, మంత్రుల చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రం రాజు, విద్యాసాగర్, కనుకయ్య, పర్శరాములు, మల్లేశం, స్వామి, లింగయ్య తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలపడంపై కాంగ్రెస్ మండల నాయకులు శనివారం సంబరాలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ ఫొటోలతో కూడిన ఫ్లెక్సీని ఏర్పాటు చేసి సంబరాలు నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ..కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు సాహెబ్, రాజేందర్, నారాయణరెడ్డి, బాబు, శ్రీనివాస్, రవీందర్, రాములు, రామచంద్రం, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: రాజ్యాధికారంతోనే వెనుకబడిన తరగతులు అభివృద్ధిలోకి వస్తాయని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదానికి చట్ట సవరణ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై హర్షం వ్యక్తంచేశారు.


స్పందించిన హృదయాలు

- క్యాన్సర్ బాధితుడికి భరోసాగా నిలుస్తున్న దాతలు

సాక్షి స్పందన

ఎల్లారెడ్డిపేట: క్యాన్సర్‌తో బాధపడుతున్న మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన భారతం కుమార్‌కు దాతలు అండగా నిలుస్తున్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇప్పటికే తలకు రూ.6లక్షలతో రెండు ఆపరేషన్లు జరుగగా.. కీమోథెరపీ, రేడియోథెరపీ కోసం మరో రూ.5లక్షలు అవసరం పడ్డాయి. కుమార్ కుటుంబం దీనావస్థపై 'సాక్షి'లో శనివారం 'క్యాన్సర్‌తో యువకుడి పోరాటం' శీర్షికన ప్రచురితమైన కథనానికి గ్రామస్తులు స్పందించారు. కుమార్‌ను ఆదుకునేందుకు అతని ఫోన్‌పే నంబర్ 93464 26974కు డ బ్బులు పంపిస్తున్నారు. 1994–95 పదో తరగతి బాల్య మిత్రులు రూ.18వేలు అందజేశారు. ఆర్థికంగా తోడుగా నిలుస్తున్న దాతలకు కుమార్ భార్య భారతి కృతజ్ఞతలు తెలుపుతుంది. దాతలు స్పందిస్తే తన భర్త బతుకుతాడని వేడుకుంటుంది.

యథేచ్ఛగా మట్టి తరలింపు



తంగళ్లపల్లి: పోలీస్ శాఖ అక్రమ మట్టి తరలింపుపై కొరడా ఝులిపిస్తున్నా.. అక్రమార్కుల తీరు మాత్రం మారడం లేదు. అనుమతులు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటుండగా.. అసలైన లబ్ధిదారులకు మట్టి దొరకడం లేదు. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు విన్నవించగా నిబంధనల మేరకు మట్టి అనుమతులు ఇస్తామని పంచాయతీ కార్యదర్శుల ద్వారా రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్రమంగా మట్టి తరలింపు, అమ్మకాలను అరకట్టి లబ్ధిదారులకు మట్టి లభించేలా చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ లబ్ధిదారులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తంగళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన ఎండీ.బాషుమియా (55)ను ఈనెల 2న గుర్తు రో డ్డు ప్రమాదంలో గా యపడగా చికిత్స పొందుతూ శుక్రవారం రా త్రి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.